(శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు)
కెనుకటి సంచికతరువాయి

సన్నాహము.

అనంతరము తిమ్మరుసురాయల యనుమతిపైని, సైన్యసమారోహణము నేయగడంగెను. అశ్వపతులను జయించుట కశ్వములను, గజపతుల జయించుటకు గజములను స్వీకరింప వలసియుండుటచే తిమ్మరుసు గజాశ్వములను బెక్కింటిని కొనుచుండెనట, తమకపరిమిత లాభమువచ్చుచుండుటచే విదేశీయవర్తకులావ్యాపారము సాగించుచుండిరట. రాయల సన్నాహమును గాంచి గజపతి, మొదలగు పరరాజులు, ఆతడేసమయమున నెవరిపైబడునో యని జడిసి, తమ దుర్గములయందు రస్తుసామగ్రిని నింపుకొనుచుండిరి. ఈవార్త నెరింగి రాయలు "ఇంటగెలిచి రచ్చ గెలువవలెనను" నీతి మనస్సునకు దెచ్చుకొని, అంతవరకు తిమ్మరుసుగూర్చిన సైన్యముతో తనసామంతులను సంస్కరించుటకు బయలు దేరెను. సామంతులందఱును అతనియాజ్ఞల శిరసావహించిరి. కాని శివసముద్రము నేలుచుండిన గంగరాజుమాత్రమాతనికి వశ్యుడుగాక, కోటలోనుండి రాయలనెదిరించెను. దుర్గమునకు తినుబండారము లందనీయకుండునట్లు కొంత సైన్యము కాపువెట్టి కొందఱు పాళెగాండ్రి సాయమున, శివసముద్రము కనుమయందు శత్రువుల నడ్డగించి పోరాడెను. జయమొందెడి యాశమాని గంగరాజు కావేరిలోబడి చనిపోయెను. రాయలు దుర్గము స్వాధీనము చేసికొని, మళయాళపాంతమునకుఁ వేంకటప్పనాయకుడు విజయప్పనాయకుడు, అనువారినిద్దరరాజప్రతినిధులనుగా నియమించి, తనరాజ్యము నిష్కంటకముగా జేసికొని, విజయనగరము చేరెను. ఇప్పటికి తిమ్మరుసు పరిబలసైన్యమును తయారుచేసెను. రాయలు దండయాత్రకై సమయము నిరీక్షించుచుండెను.

—దండయాత్ర—

ఇట్లుండగా నొకనాడు, రాయలువాడుకపరికారము రాత్రినగరు శోధనకరిగెను. ఒకగుడెసె యెదుట, చాకలివాడొకడు పెన్నెలలో పండుకొని,

"గొండపీడుమండేరా కొండపల్లిమండేరా
కాదని యెవ్వరువాదుకువచ్చిన కటకటాకా మండేరా"

అని పాడుకొనుచుండెనట. రాయలాయుపకృతిని గొని సైన్యాధ్యక్షుడగుసెమ్మసాని రామలింగన్న భూపతి, ఆర్వీటి బుక్కరాజు, సంధ్యాలనారపరాజు, ఆరువీటి యిమ్మరాజు, మొదలగు సామంతులతోను, పదిలక్షల సైన్యముతోను